
www.aakshitha.com
People's voice
అక్షిత
తెలంగాణ దిక్సూచి
గురువారం | 15 | అక్టోబర్ | 2026 | పేజీలు: 08
171 అన్యాక్రాంతం...!



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
శనివారం | 17 | అక్టోబర్ | 2026 | పేజీలు: 08



# రూ.10 కోట్ల భూమికి రక్షణ

## అక్షిత వార్తకు ఫలితం...!



**అక్షిత వార్తతో కదిలిన రెవెన్యూ యంత్రాంగం**

**కర్దనూర్ 171లో 10 గుంటల భూ ఆక్రమణ**

**స్టక్చర్ మ్యాప్‌లో స్పష్టమైన గుర్తింపు**

**రూ.10 కోట్లకు పైగా విలువంటున్న స్థానికులు**

**ప్రభుత్వ భూమి పరిరక్షణకు సర్వే..**

**ఇక అక్రమ నిర్మాణాలపై చర్యలెప్పుడు?**

పటాన్‌చెరు, అక్షిత ప్రతినిధి : అక్షిత దినపత్రిక కథనంతో స్పందించిన రెవెన్యూ యంత్రాంగం. క్షేత్రస్థాయి సర్వే నిర్వహణ. తాజాగా అందిన స్ట్రక్చర్ మ్యాప్‌లో 10 గుంటల ఆక్రమణ ప్రాంతాన్ని గుర్తించారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం కర్దనూర్ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 171లో ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవు తోందంటూ అక్షిత దినపత్రిక ప్రచురించిన కథనం అధికార యంత్రాంగంలో కదలిక తీసుకొచ్చింది. ఈ నేపథ్యంలో గురువారం మండల సర్వేయర్ ..మిగతా 2లో

# లోటుపాట్లకు తావివ్వొద్దు

**సీఎం పర్యటనకు పకడ్బందీ చర్యలు**

**జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం**

**20న కొండారెడ్డిపల్లిలో వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు**

**సీఎం రేవంత్ రెడ్డి**



నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 20న నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని వంగూరు మండలం, ముఖ్యమంత్రి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లిలో నిర్వహించనున్న దసరా ఉత్సవాల్లో పాల్గొననున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని వనపర్తి జిల్లా కలెక్టర్,నాగర్ కర్నూల్ జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అన్ని జిల్లా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ..మిగతా 2లో

# తాగునీటి కొరత తలెత్తొద్దు

**ఎల్ నినో కట్టడికి పటిష్ట కార్యాచరణ**

**తాగునీరు, సాగు, పశుగ్రాసం, విద్యుత్ సరఫరాపై ప్రత్యేక దృష్టి**

**స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్**



రంగారెడ్డి, అక్షిత బ్యూరో: ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో ఎదురయ్యే వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎల్‌నినో ప్రత్యేక అధికారి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ ఆదేశించారు.శుక్రవారం మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, వ్యవసాయం, ఉద్యానవన శాఖ, తాగునీటి సరఫరా, విద్యుత్, నీటిపారుదల తదితర అంశాలపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ..మిగతా 2లో

## తాగునీటి కొరత తలెత్తొద్దు

**మొదటి పేజీ తరువాయి...**

డాక్టర్ కిరణ్మయి, మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరి, వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ, టీజీపీసీబీఎల్ చైర్మన్ జిలీష్ వి. పాటిల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వికాస్ రాజ్ మాట్లాడుతూ, ఎల్నినో ప్రభావం వల్ల తలెత్తే పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ముందస్తు కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ప్రజలకు తాగునీటి కొరత తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, అందుబాటులో ఉన్న నీటి వనరులను పొదుపుగా, సమర్థవంతంగా వినియోగించుకునేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

వ్యవసాయ రంగంపై ఎల్నినో ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసి, వర్షపాతం, నీటి లభ్యతకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకునేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ, తక్కువ నీటితో సాగు చేయగల పంటలను ప్రోత్సహించాలని, వ్యవసాయంతో పాటు ఉద్యానవన శాఖ అధికారులు రైతులకు అవసరమైన సాంకేతిక సూచనలు అందించాలని పేర్కొన్నారు. వేసవిలో పశువులకు తాగునీరు, పశుగ్రాసం కొరత ఏర్పడకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని, భూగర్భ జలాలు తగ్గుముఖం పడుతున్న నేపథ్యంలో నీటి సంరక్షణ చర్యలను విస్తృతంగా చేపట్టాలని సూచించారు. విద్యుత్‌ను పొదుపుగా వినియోగించేలా ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, నీటి సరఫరా వ్యవస్థలు సజావుగా పనిచేసేలా సంబంధిత శాఖలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

ఎల్నినో ప్రభావంతో ఎదురయ్యే పరిస్థితులను ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, క్షేత్రస్థాయిలో పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ జిల్లాలకు సంబంధించిన సమస్యలు, అవసరమైన సమాచారాన్ని ఉన్నతాధికారులకు సకాలంలో అందించాలని స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో మేడ్చల్ అదనపు కలెక్టర్లు ఫైజల్ అహ్మద్, వికారాబాద్ అదనపు కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టూరు, మేడ్చల్ జిల్లా రెవెన్యూ అధికారి మాలతి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలకు సంబంధించిన సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల సమస్యలపై జిల్లా అధికారులకు వినతిపత్రం

### ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని కాపాడుట గురించి



కల్వకుర్తి అక్షిత ప్రతినిధి: కల్వకుర్తి మండలం తర్నికల్ గ్రామంలో పాఠశాల సమస్యలపై కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత శాఖలకు సమస్యలను వివరించడం జరిగింది. ప్రైమరీ స్కూల్ మరియు జడ్పీహెచ్ఎస్ ప్రాథమిక ఉన్నత పాఠశాల పరిధిలోని కాంపౌండును తన వ్యక్తిగత అవసరం కోసం మరియు అనుచరుల బాట కోసం స్కూల్ కాంపౌండ్ ను ధ్వంసం చేసి ఉన్న టేకు చెట్లను మరియు వివిధ రకాల చెట్లను నరికి వేయడం జరిగింది.సర్పంచ్ చెన్ రెడ్డి వరలక్ష్మి వారి భర్త పవన్ కుమార్ రెడ్డి.విద్యా కమిటీ మరియు తల్లిదండ్రుల కమిటీ మరియు పూర్వ విద్యార్థుల కమిటీ లతో ఎలాంటి చర్చలు జరపకుండా పై అధికారుల అనుమతి లేకుండా ప్రభుత్వ పాఠశాల కాంపౌండ్ దాదాపు 20 గుంటలు ఆక్రమించడం జరిగింది.నేడు సర్కారు బడిలో పేద పిల్లలు సామాజికంగా వెనుకబడిన ఎస్సీ.ఎస్టీ.బిసి.మైనార్టీ.పిల్లలు మాత్రమే చదవడం జరుగుతుంది.ఆ వర్గాలకు చదువు.చదువుతోపాటు ఆటలు ఆడుకోవడానికి ఆట స్థలం లేకుండా పోయే ప్రమాదం ఉంది.పై ఆ వర్గాలకు దూరమయ్యే ప్రమాదకరం ఉంది.కావున దయచేసి అన్యక్రాంతము అవుతున్న ప్రభుత్వ పాఠశాల భూమిని కాపాడగలరు.తర్నికల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మేంద్రరావును.సర్పంచ్ చెన్ రెడ్డి వరలక్ష్మి పవన్ కుమార్ రెడ్డి.విలేజ్ సెక్రటరీ శ్రీనివాసులు.వారిపై చట్టరీత్య చర్య తీసుకొని మా ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని కాపాడగలరని తర్నికల్ గ్రామస్తులు పూర్వ విద్యార్థులు జిల్లా అధికారులను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

# రూ.10 కోట్ల భూమికి రక్షణ

**మొదటి పేజీ తరువాయి...**

లైసెన్స్ సర్వేయర్, కర్దనూర్ (జీపీ), సంబంధిత సిబ్బంది క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించారు. సర్వేకు సంబంధించిన స్కెచ్ మ్యాప్‌ను మండల సర్వేయర్ శుక్రవారం పంపించడంతో ఈ వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది.





**మ్యాప్‌లో 10 గుంటల ఆక్రమణ ప్రాంతం!**

క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం అందిన స్కెచ్ మ్యాప్‌లో సర్వే నంబర్ 171 పరిధిలో ఆక్రమణ ప్రాంతంగా 10 గుంటలను సూచించడం ఈ వ్యవహారంలో కీలక పరిణామంగా కనిపిస్తోంది. మ్యాప్‌లో 171/50 నుంచి 171/59 వరకు ఉన్న సర్వే వివరాలు, ఆక్రమణ ప్రాంతంగా గుర్తించిన భాగం, సమీపంలోని సర్వే నంబర్ 164కు సంబంధించిన హద్దులు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

స్థానికుల అంచనా ప్రకారం ఈ భూమి మార్కెట్ విలువ రూ.10 కోట్లకు పైగా ఉండవచ్చని పలువురు పేర్కొంటున్నారు.ప్రభుత్వ భూముల పరిరక్షణకు సంబంధించి పత్రికల్లో కథనాలు వెలువడిన అనంతరం అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పుడు సర్వే మ్యాప్ అందుబాటులోకి రావడంతో తదుపరి చర్యలపై ప్రజల్లో ఆసక్తి నెలకొంది.

**ప్రీకాస్ట్ గోడలు.. అధికారుల చర్యలేవి?**

సర్వే నంబర్ 171 పరిధిలో ప్రీకాస్ట్ ప్రహరీ గోడలు నిర్మించడం వంటి పనులు జరిగినట్లు స్థానికులు అక్షిత తెలుగు దినపత్రిక ప్రతినిధికి తెలిపారు. స్పందించి క్షేత్రస్థాయిలో విచారణ జరుపగా.. ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైన విషయం వాస్తవమేనని రెవెన్యూ అధికారులు స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములపై ఆక్రమణలను ముందుగానే గుర్తించి అడ్డుకోవాల్సిన బాధ్యత సంబంధిత శాఖలపై ఉంది. ఫిర్యాదులు వచ్చినప్పుడు లేదా పత్రికల్లో వార్తలు ప్రచురితమైనప్పుడు మాత్రమే స్పందించడం కాకుండా, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు నిరంతర పర్యవేక్షణ అవసరమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

ప్రస్తుతం సర్వే నిర్వహించి మ్యాప్ పంపించిన అధికారులు తదుపరి ఏ చర్యలు చేపడతారన్నదే కీలకంగా మారింది.ఆక్రమణ నిర్ధారణ అయితే చట్టప్రకారం చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని స్థానికులు కోరుతున్నారు.

**ప్లాట్ నంబర్లు 196, 197 రిజిస్ట్రేషన్లపై విచారణ అవసరం!**

ఈ వ్యవహారంలో మరో ముఖ్యమైన అంశం ప్లాట్ నంబర్లు 196, 197కు సంబంధించిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు. స్థానికులు అందించిన రిజిస్ట్రేషన్ ప్లాన్ ప్రతిలో సర్వే నంబర్ 164కు సంబంధించిన వివరాలు కనిపిస్తుండగా, ప్రస్తుత సర్వే నంబర్ 171లో గుర్తించిన ఆక్రమణ ప్రాంతంతో ఈ ప్లాట్లకు భౌగోళిక సంబంధం ఉంది.ప్లాట్ నంబర్ 196 విస్తీర్ణం 338 చదరపు గజాలు, ప్లాట్ నంబర్ 197 విస్తీర్ణం 300 చదరపు గజాలుగా సంబంధిత డాక్యుమెంట్‌లో పేర్కొన్నారు. స్కెచ్ మ్యాప్, సర్వే నంబర్లు, భూమి హక్కు పత్రాలు, రిజిస్ట్రేషన్ రికార్డులను సమగ్రంగా సరిపోల్చినప్పుడే వాస్తవాలు వెలుగులోకి వస్తాయి. సర్వే నంబర్ 171లోని ప్రభుత్వ భూమితో ఈ ప్లాట్లకు సంబంధం ఉన్నట్లు అధికారికంగా తేలితే, వాటి రిజిస్ట్రేషన్ల సమయంలో సమర్పించిన పత్రాలు, భూమి హద్దులు, హక్కుల వివరాలపై సంబంధిత రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖలు విచారణ జరపాల్సిన అవసరం ఉంది.

**రూ.10 కోట్ల భూమికి రక్షణ కల్పించేదెప్పుడు?**

స్కెచ్ మ్యాప్‌లో 10 గుంటల ఆక్రమణ ప్రాంతం గుర్తించిన నేపథ్యంలో అధికారులు సమగ్ర నివేదిక రూపొందించి తదుపరి చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. భూమి ప్రభుత్వానిదేనని నిర్ధారణ జరిగింది. ఆక్రమణను తొలగించడం, ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవడం, బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం వంటి అంశాలపై స్పష్టత ఇవ్వాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. అక్షిత దినపత్రిక కథనంతో అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో స్పందించి... సర్వే నిర్వహించడం ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో పత్రికల పాత్రను చాటుతోంది. అయితే సర్వే నిర్వహణ, మ్యాప్ పంపిణీతోనే సమస్య పరిష్కారమైనట్లు కాదు. అధికారిక నివేదిక ఆధారంగా భూమి రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకోవాలి. ప్రభుత్వ ఆస్తిని పరిరక్షించినప్పుడే ఈ ప్రక్రియకు పూర్తి అర్థం చేకూరుతుంది.కర్దనూర్ సర్వే నంబర్ 171 వ్యవహారంలో రెవెన్యూ, జీహెచ్ఎంసీ, రిజిస్ట్రేషన్ శాఖలు తదుపరి ఎలాంటి చర్యలు తీసుకుంటాయో వేచి చూడాల్సిందేనని కర్దనూరు పట్టణవాసులు తెలుపుతున్నారు.. ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టి.. ప్రభుత్వ భూముల పరిరక్షణ బాధ్యత.. రెవెన్యూ శాఖపై ఉంటుందని పట్టణవాసులు తెలుపుతున్నారు.

# లోటుపాట్లకు తావివ్వొద్దు




**మొదటి పేజీ తరువాయి...**

స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై శుక్రవారం సాయంత్రం కొండారెడ్డిపల్లి గ్రామాన్ని సందర్శించి ఏటీసీ కేంద్ర నిర్మాణ స్థలం, భూగర్భ మరుగునీటి శుద్ధి కేంద్రాన్ని, నూతనంగా ప్రారంభించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ఆదర్శ్ సురభి, అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రా, అదనపు కలెక్టర్లు బి. చెన్నయ్య, దేవసహాయంతో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులతో ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనకు సంబంధించి ఆయా శాఖలు చేపట్టాల్సిన పనులు, నిర్వర్తించాల్సిన బాధ్యతలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ...., ముఖ్యమంత్రి పర్యటనకు అవసరమైన ఏర్పాట్లన్నింటినీ ముందస్తు ప్రణాళికతో నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. భద్రతా ఏర్పాట్లు, పర్యటన ప్రాంగణం సిద్ధం చేయడం, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, రవాణా సదుపాయాల కల్పనపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.

గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు.

ప్రతి శాఖకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని, పనుల్లో జాప్యం జరగకుండా నిర్దేశిత గడువులోగా ఏర్పాట్లను పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఏర్పాట్లలో ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తూ పర్యటనను సజావుగా నిర్వహించేందుకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పోలీసు అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని డీఎస్పీని కలెక్టర్ ఆదేశించారు.

పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొండారెడ్డిపల్లిలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ), అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా నూతనంగా మంజూరైన మూడు ఏటీసీ కేంద్రాల నిర్మాణ పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు.

ఈ కార్యక్రమాలకు సంబంధించి అవసరమైన ఏర్పాట్లన్నింటినీ ముందుగానే పూర్తి చేయాలని, సంబంధిత శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమన్వయంతో నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనను దృష్టిలో ఉంచుకుని భద్రత, మౌలిక సదుపాయాలు, ఇతర ఏర్పాట్ల విషయంలో ప్రత్యేక అప్రమత్తత పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో కొండారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ వెంకటయ్య, ఉప సర్పంచ్ వేమారెడ్డి, గ్రామ నాయకులు, మండల, నియోజకవర్గం, జిల్లా స్థాయి అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



# యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడానికే క్రికెట్ టోర్నమెంట్లు ఎంతో దోహద పడతాయి

## ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి

**కొందుర్గులో జై భీమ్ క్రికెట్ టోర్నమెంట్ సీసన్-6ని ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**



షాద్ నగర్, అక్షిత ప్రతినిధి: కొందుర్గు మండల కేంద్రంలో జైభీమ్ క్రికెట్ టోర్నమెంట్ సీసన్-6 పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రీడా పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి టోర్నమెంట్లు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. క్రీడలు శారీరక దృఢత్వానికే కాకుండా, మానసిక ఉల్లాసానికి మరియు పరస్పర సోదరభావానికి తోడ్పడతాయని, క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో కొందుర్గ్ మాజీ జడ్పీటీసీ రామకృష్ణ, మహదేవ్ పూర్ సర్పంచి అనుష రవిందర్ రెడ్డి, బిఆర్ ఎస్ రాష్ట్ర యువనాయకులు సుందర్, కొందుర్గ్ వార్డు మెంబరు వసూరి, విశ్వనాథ్ పూర్ సర్పంచి సుంచు రాములు, ఉత్తరాశి పల్లి డిప్యూటీ సర్పంచి అలీం, ఉమ్మెంత్యాల మాజి సర్పంచి నర్సిములు, అయోధ్య పూర్ మాజి సర్పంచి గోపాల్ నాయక్, గంగన్న గుడెం మాజి సర్పంచి శేకర్, జనార్ధన్ గౌడ్, కొందుర్గ్ రఘునాథ్ గౌడ్, శ్రీరంగ పూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు యదయ్య, బైరం పల్లి శ్రీకంత్, టేకులపల్లి కృష్ణ, తంగెళ్లపల్లి మాజి డిప్యూటీ రవిందర్ రెడ్డి, వార్డు మెంబరు ప్రవీణ్, ముత్పూర్ మాజి వార్డు మెంబరు సందీప్, లాలాపేట నవాజ్ రెడ్డి, యువ నాయకులు విజయ్ కుమార్, లక్ష్మణ్ ముదిరాజ్, అనంత రాములు, మురళీధర్ రెడ్డి, కృష్ణ రెడ్డి, రాజశేకర్, ప్రభాకర్, బుట్ట యదగిరి, జైభీం ప్రీమియం నిర్వాహకులు పాల్గొన్నారు.



# పి ఆర్ టి యు తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ప్రమాణ స్వీకారం

నడిగూడెం, అక్షిత న్యూస్: పి ఆర్ టి యు తెలంగాణ రాష్ట్ర కార్యవర్గంలో సభ్యులుగా నడిగూడెం మండలానికి చెందిన నాయకులుగా బాధ్యతలు స్వీకరిస్తున్న మన సంఘ నాయకులు కొల్లు నాగేశ్వరరావు జి హెచ్ ఎం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా,బండారు చంద్రారెడ్డి ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా బత్తిని శ్రీనివాసరావు ఎస్ ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా,పోలూరి శ్రీనివాసరెడ్డి ఎస్ జి టి రాష్ట్ర కార్యదర్శిగా నియమితులు అయ్యారు. ఈ సందర్భంగా పి ఆర్ టి యు నాయకులు కాసాని నాగేశ్వరరావు, బత్తిని గోపి అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మీ సమర్థవంతమైన నాయకత్వంలో పి ఆర్ టి యు తెలంగాణ మరింత బలోపేతం కావాలని, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి మీరు చేస్తున్న కృషి విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని. మీ సేవాభావం, అంకితభావం, నాయకత్వ లక్షణాలు నడిగూడెం మండలానికే కాకుండా మొత్తం ఉపాధ్యాయ సమాజానికీ గర్వకారణం అని మీ పదవీకాలం విజయవంతంగా సాగాలని, మీకు ఆయురారోగ్యాలు, ఆనందం, గౌరవం, మరెన్నో ఉన్నత విజయాలు కలగాలని పిఆర్టియు తెలంగాణ సంఘం తరపున కోరారు.




# పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటు నమోదును చేసుకోవాలి

**టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుణమోని ఐలయ్య**

**టి.పి.టి.ఎఫ్ డివిజన్ అధ్యక్షులు కానుగు సతీష్**



చౌటుప్పల్ /అక్షిత న్యూస్: నల్గొండ -ఖమ్మం - వరంగల్ ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేటరీ ఎమ్మెల్సీ ఎన్నిక కోసం నోటిఫికేషన్ వెలువడినందున అర్హత కలిగిన ప్రతి ఒక్క పట్టభద్రుడు, పట్టభద్రురాలు తమ ఓటును నమోదు చేసుకోవాల్సిందిగా తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం చౌటుప్పల్ డివిజన్ అధ్యక్షులు కానుగు సతీష్ విజ్ఞప్తి చేశారు. నవంబర్ 1,2026 నాటికి డిగ్రీ పూర్తి అయి మూడు సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క పట్టభద్రుడు ఓటు నమోదు చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఓటు నమోదుకు కావలసిన డిగ్రీ మెమో లేదా ప్రొవిజినల్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు,సాధారణ ఎన్నికల గుర్తింపు కార్డు, పాస్ ఫోటో సైజ్ ఫోటో తో ఆన్లైన్లో నమోదు చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి గుణమోని ఐలయ్య మాట్లాడుతూ..శాసనమండలి పెద్దల సభ, విద్యావంతుల సభ అని ఇట్టి సభకు విద్యావంతులైన,సేవా గుణం కలిగి, విద్యా సమస్యలపై ప్రభుత్వానికి తగు సూచనలు సలహాలు ఇచ్చే సరైన నాయకుడిని ఎన్నుకోవడం విద్యావంతులుగా మన ధర్మం అని అన్నారు.ప్రతి ఒక్కరూ తమ ఓటు నమోదు చేసుకొని, సరైన నాయకున్ని ఎన్నుకోవాలని అభ్యర్థించారు.

# రామన్నపేట ఉపాధ్యాయులకు పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర కార్యవర్గంలో చోటు

**రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా చి. రాజన్ బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎస్.ఏ. రహీం ఏకగ్రీవ ఎన్నిక**



రామన్నపేట అక్షిత ప్రతినిధి: నల్లగొండ పట్టణంలోని జీఎం ఫంక్షన్ హాల్లో శుక్రవారం నిర్వహించిన పీఆర్టీయూ టీఎస్ ఆరవ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో రామన్నపేట మండలానికి చెందిన ఇద్దరు ఉపాధ్యాయులకు రాష్ట్ర కార్యవర్గంలో కీలక పదవులు లభించాయి. రామన్నపేట మండలానికి చెందిన ఉపాధ్యాయులు చి. రాజన్ బాబు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా, ఎస్.ఏ. రహీం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రాష్ట్ర నాయకులకు పీఆర్టీయూ టీఎస్ రామన్నపేట మండల శాఖ అధ్యక్షుడు జి. సురేష్, ప్రధాన కార్యదర్శి కె. లింగాచారితో పాటు యాదాద్రి భువనగిరి జిల్లా సమన్వయ కమిటీ చైర్మన్ భీమిడి ఉపేందర్ జీ, జిల్లా మరియు మండల కార్యవర్గ సభ్యులు అభినందనలు తెలిపారు. రాష్ట్ర కార్యవర్గంలో రామన్నపేట మండల ఉపాధ్యాయులకు ప్రాతినిధ్యం లభించడం పట్ల ఉపాధ్యాయ వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని, ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తామని తెలిపారు.

# పాత కక్షలతో వ్యక్తిగత ఘర్షణ.. కేసు నమోదు

**పోలీసుల అదుపులో నిందితులు**



అదిలాబాద్/ ఇచ్చోడ అక్షిత న్యూస్: ఇద్దరు వ్యక్తుల మధ్య పాత కక్షలు, వ్యక్తి గత ఘర్షణ చోటుచేసుకుం దని ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి తెలిపారు. కేసు నమోదు చేసి నిందితులను అదుపులోకి తీసు కున్నామని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం విలేక రుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఆది లాబాద్ పట్టణంలోని భగత్ సింగ్ నగర్లో గురు వారం రాత్రి ఇద్దరు వ్యక్తుల మధ్య పాత కక్ష నేప థ్యంలో వ్యక్తిగత ఘర్షణ జరిగిందన్నారు. ఒక స్వామి మాలలో ఉన్న వ్యక్తి మరొక వ్యక్తితో దురుసుగా మాట్లాడటంతో ప్రారంభమైన గొడవ, అనంతరం దాడికి దారితీసిందని పేర్కొన్నారు. ఘటనకు సంబం ధించిన దృశ్యాలు సీసీటీవీ కెమెరాల్లో నమోదయ్యా యని వెల్లడించారు. మొదట స్వామి దాడికి పాల్ప డడం జరిగిందని, స్వామి పై దాడి ఘటనలో ఇద్దరు హిందువులు, ఒక ముస్లిం మతాలకు చెందిన వ్యక్తు లు ఉన్నారన్నారు. స్వామి మాలలో ఉన్న వ్యక్తిపై ఇరు మతాలకు చెందిన వ్యక్తులు ఉన్నప్పటికీ, ఇది పాత కక్షలతో జరిగిన వ్యక్తిగత ఘర్షణ, కాలనీ వాసు ల మధ్య మాత్రమేనని స్పష్టం చేశారు. దీనిపై సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లావ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉందని ఆయన తెలిపారు. ఈ ఘటనను ఆసరాగా చేసుకొని సోషల్ మీడియా, వాట్సాప్లలో వాస్తవాలు తెలుసుకోకుండా ఒక వర్గా నికి మద్దతుగా ప్రచారాలు చేయడం, ఇతరులను రెచ్చగొట్టేలా పోస్టులు పెట్టడం, మతసామరస్యానికి భంగం కలిగించే ప్రయత్నాలు చేయడం, శాంతి భద్ర తల సమస్యలు తలెత్తేల ప్రవర్తించడం చట్టవిరుద్ధ మన్నారు. హెచ్చరించారు. సోషల్ మీడియాలో వచ్చే ప్రతి సమాచారాన్ని నమ్మవద్దని, వాస్తవాలు నిర్ధారిం చుకోకుండా ఎలాంటి ప్రచారాలు చేయవద్దని, ఆదిలా బాద్ జిల్లాలో మతసామరస్యాన్ని కాపాడేందుకు పోలీసులకు సహకరించాలని డీఎస్పీ స్పష్టం చేశారు

# రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు పీపల్ పహాడ్ విద్యార్థులు ఎంపిక



చౌటుప్పల్ /అక్షిత న్యూస్: ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీన మహాత్మా గాంధీ యూనివర్సిటీలో నిర్వహించిన ఎస్ జి ఎఫ్ అండర్ −17 బాలికల క్రీడా విభాగంలో యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, పీపల్ పహాడ్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థినీలు ఎర్ర ఉమామహేశ్వరి, గుండవోని శ్రావణి లు, అండర్− 14 విభాగంలో ఎర్ర సింధూర ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఎఫ్ఎసి ప్రిన్సిపల్ శోభ తెలిపారు. ఎంపికైన విద్యార్థులు అక్టోబర్ 16న రంగారెడ్డి జిల్లా సరూర్నగర్ లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. మండల విద్యాధికారి ఈ గురువారావు, గ్రామ సర్పంచ్ పుల్లగారి నాగేశ్వరి అశ్విన్ కుమార్ గౌడ్, ఉప సర్పంచ్ బక్కన గారి శ్రవణ్ , ఏ.ఏ.పి.సి చైర్పర్సన్ అదిత, ఉపాధ్యాయ బృందం ఎంపికైన విద్యార్థులు రానున్న రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలలో విజేతలు కావాలని, విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని ఆకాంక్షించారు. విద్యార్థులను తీర్చిదిద్దన పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయురాలు శ్రీదేవిని పలువురు అభినందించారు.

# దుర్గామాత సన్నిధిలో అన్నదానానికి శ్రీకారం

**కొత్తూరులో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు**

**నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి**





షాద్ నగర్, అక్షిత ప్రతినిధి: రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన దుర్గామాత సన్నిధిలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాలనీవాసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. దుర్గామాత ఆశీస్సులతో అన్నదాన కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య కొనసాగింది. అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు సమాజంలో సేవాభావాన్ని పెంపొందించడంతో పాటు ప్రజల మధ్య ఐక్యతను బలోపేతం చేస్తాయని కార్యక్రమ నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భార్గవ్ గౌడ్, నవీన్ చారి, వేణు చారి, మ్యాధారీ శ్రీనివాస్, హాసన్, గోవింద్, శేఖర్ గౌడ్, పెంటయ్య యాదవ్, రవి యాదవ్, నరసింహా, విక్రమ్, రామకృష్ణ, విశాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**పదేళ్లుగా కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూసిన పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఊరట...**

**ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**




కాజీపేట్, అక్షిత ప్రతినిధి : గత పదేళ్లుగా కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న అర్హులైన పేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తోందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందించడంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు వారికి చేరేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని వికాస్ నగర్, హౌసింగ్ బోర్డు కాలనీలలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత పదేళ్లుగా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయకపోవడంతో అనేక పేద కుటుంబాలు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరమయ్యాయని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు అందించడంపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.



రేషన్ కార్డు కేవలం నిత్యావసర సరుకులు పొందేందుకు మాత్రమే కాకుండా, అర్హులైన కుటుంబాలకు వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడంలో కూడా కీలకమని పేర్కొన్నారు. కొత్త రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందే అవకాశం కలుగుతుందని తెలిపారు.

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో సుమారు 16 వేల కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు మంజూరయ్యాయని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే వెల్లడించారు.

# పార్టీకి అతీతంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాలి

**210 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు, 150 మందికి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ**

**ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**



కాజీపేట్, అక్షిత ప్రతినిధి : పార్టీలు, రాజకీయాలకు అతీతంగా అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో పనిచేసే నాయకులను ప్రజలు ఆదరించాలని, రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం ఆలోచించకూడదని ఆయన పిలుపునిచ్చారు. శనివారం హనుమకొండలోని అంబేద్కర్ భవన్లో నిర్వహించిన కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో అర్హత పొందిన 210 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను, మరో 150 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద మొత్తం రూ.1 కోటి 55 లక్షల విలువైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలవాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. సొంత ఇల్లు ప్రతి పేద కుటుంబం కల అని, ఆ కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులకు ఇళ్లను మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా ఆడపిల్లల వివాహాలు ఆర్థిక భారంగా మారకూడదనే ఉద్దేశంతో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందని వివరించారు.

ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ గుండు సుధారాణి,మాజీ కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు,నాయకులు,అధికారులు, కార్యకర్తలు,లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పదవుల కోసం కాదు.. ప్రజల కోసం బతికే నాయకుడు!

**ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా ముద్దసాని కిరణ్ రెడ్డి**



వలిగొండ/ అక్షిత న్యూస్: వలిగొండ మండలంలోని మొగిలిపాక గ్రామానికి చెందిన జడిగే మణెమ్మ అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న మత్స్యగిరిగుట్ట మాజీ చైర్మన్, ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్న నాయకులు ముద్దసాని కిరణ్ రెడ్డి వారి కుటుంబాన్ని ఆదుకునేందుకు 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు.ఎన్నికలప్పుడు వచ్చి ఓట్లు అడిగేవారు ఎందరో.. కానీ ఎన్నికలతో సంబంధం లేకుండా ప్రజల కష్టాల్లో పాలుపంచుకునేవారు కొందరే!.గ్రామంలో ఎవరు మరణించినా.. ఏ కుటుంబంలో విషాదం నెలకొన్నా.. పిలుపు కోసం ఎదురుచూడకుండా, ప్రచారం కోసం పాకులాడకుండా, తనవంతు సహాయాన్ని అందిస్తూ ఆ కుటుంబానికి నేనున్నానంటూ భరోసా కల్పించే వ్యక్తి కిరణ్ రెడ్డి .పదవి ఉంటేనే నాయకుడు కాదు.. పదవి లేకున్నా ప్రజల గుండెల్లో నిలిచేవాడే అసలైన నాయకుడు!సాయం చేయడానికి పదవి అవసరం లేదు.. మంచి మనసుంటే చాలు. ప్రజల కష్టాలు తెలుసుకోవడానికి అధికారం అవసరం లేదు.. మానవత్వం ఉంటే చాలు.పేరు కోసం చేసే సహాయం తాత్కాలికం.. మనసుతో చేసే సహాయం చిరస్థాయిగా నిలిచిపోతుంది!మొగిలిపాకలో ఏ ఇంట కష్టం వచ్చినా ఆ కుటుంబానికి అండగా నిలిచే పేరు ముద్దసాని కిరణ్ రెడ్డి ఒక్కటే..ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జడిగే బుచ్చయ్య యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బీమనబోయిన బిక్షపతి, మాజీ సర్పంచ్ జక్కుల శంకరయ్య,వార్డు సభ్యులు మచ్చ సునీత స్వామి,మాజీ పాల సంఘం చైర్మన్లు పబ్బు సత్తయ్య,మద్ది పాండు రంగ రెడ్డి మరియు బిఅర్ఎస్ పార్టీ నాయకులు జక్క శ్రీనివాస్ రెడ్డి,గంట బిక్షపతి,జడిగే గోపాల్,మొగిలిపాక దుర్గయ్య,చలిచీమల కృష్ణ,జక్కుల కిష్టయ్య,మచ్చ సుధాకర్,మొగిలిపాక శామంత్ పాల్గొన్నారు

# రూ.20 వేల అప్పు కోసం యువకుడి దారుణ హత్య..

**ఇద్దరు నిందితులు అరెస్ట్..!**

**బీరు తాగుదామని పిలిచి కత్తితో దాడి..**

**ఫ్యూచర్ సిటీ పోలీసుల దర్యాప్తుతో చిక్కిన నిందితులు..**

**రూ.20 వేల అప్పే కారణం!**

**మీడియా సమావేశంలో షాద్ నగర్ ఎసిపి లక్ష్మీనారాయణ వెల్లడి..**




**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ కొత్తూరు తిగాపూర్ గ్రామ శివారులో డ్రీమ్ మిడాస్ వెంచర్‌లో లో జరిగిన హత్య కేసును ఛేదించిన కొత్తూరు పోలీసులు,మీడియా సమావేశంలో వెల్లడించిన షాద్ నగర్ ఎసిపి లక్ష్మీనారాయణ కేవలం రూ.20 వేల అప్పు తిరిగి చెల్లించే విషయంలో తలెత్తిన వివాదం ఓ యువకుడి ప్రాణాలను బలిగొంది.అప్పు డబ్బుల విషయంలో జరిగిన వాగ్వాదం హత్యకు దారితీసినట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది.ఫ్యూచర్ సిటీ పోలీసు కమిషనరేట్ పరిధిలోని కొత్తూరు పోలీస్ స్టేషన్‌లో నమోదైన సుమోటో హత్య కేసును పోలీసులు ఛేదించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తూరు ప్రాంతంలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న బోడెక్ ప్రేమ్ కుమార్ (18) ఈ నెల 14వ తేదీన తిగాపూర్ గ్రామ శివారులోని డ్రీమ్ మిడాస్ వెంచర్‌లో హత్యకు గురయ్యాడు.వెంచర్‌లో యువకుడు హత్యకు గురైనట్లు సమాచారం అందడంతో కొత్తూరు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.మృతుడి గొంతుపై,ఛాతి,వీపు తదితర శరీర భాగాలపై పదునైన ఆయుధంతో దాడి చేసిన గాయాలను గుర్తించారు. గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేసి ఉంటారని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేయగా,పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.దర్యాప్తులో భాగంగా మహమ్మద్ ఇర్ఫాన్ (20), మహమ్మద్ సవాజుద్దీన్ (23) అనే ఇద్దరు నిందితుల పాత్ర వెలుగులోకి వచ్చింది. ఇర్ఫాన్ హైదరాబాద్‌లోని బహదూర్‌పురా ప్రాంతానికి చెందిన ఆటో డ్రైవర్ కాగా, సవాజుద్దీన్ రంగారెడ్డి జిల్లా మైలార్దేవ్‌పల్లి పరిధిలోని ఉద్దండపల్లికి చెందిన ఆటో డ్రైవర్‌గా పోలీసులు గుర్తించారు.ఈ నెల 14వ తేదీ ఉదయం ఇర్ఫాన్ మృతుడు ప్రేమ్ కుమార్‌కు ఫోన్ చేసి గతంలో ఇచ్చిన రూ.20 వేల అప్పు తిరిగి చెల్లించాలని కోరినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది.తక్షణమే డబ్బులు చెల్లించలేనని మృతుడు చెప్పడంతో,కలిసి బీరు తాగుదామని ఇర్ఫాన్ అతడిని డ్రీమ్ మిడాస్ వెంచర్ వద్దకు పిలిచాడు.అనంతరం సవాజుద్దీన్‌కు ఫోన్ చేసి బీరు సీసాలు తీసుకురావాలని కోరాడు.దీంతో ఇర్ఫాన్ మృతుడితో కలిసి వెంచర్‌కు వెళ్లగా,సవాజుద్దీన్ అక్కడికి బీరు సీసాలతో చేరుకున్నాడు.

ముగ్గురూ కలిసి బీరు తాగుతున్న సమయంలో అప్పు డబ్బుల విషయమై ఇర్ఫాన్, ప్రేమ్ కుమార్ మధ్య వాగ్వాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు.ఈ క్రమంలో ఇర్ఫాన్ తన వద్ద ఉన్న కత్తితో ప్రేమ్ కుమార్ ఛాతి,వీపు తదితర భాగాలపై పలుమార్లు పొడిచినట్లు దర్యాప్తులో తేలింది.ఇర్ఫాన్ దాడి చేస్తున్న సమయంలో సవాజుద్దీన్ మృతుడిని గట్టిగా పట్టుకుని సహకరించినట్లు పోలీసులు గుర్తించారు.అప్పు డబ్బుల విషయంలో తలెత్తిన వివాదమే ఈ హత్యకు ప్రధాన కారణంగా ప్రాథమిక విచారణలో నిర్ధారించారు.హత్య కేసును ఛేదించేందుకు పోలీసులు సంఘటనా స్థలానికి సంబంధించిన సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించడంతో పాటు రహస్య సమాచారాన్ని సేకరించారు.మృతుడిని నిందితులు ఫోన్ చేసి పిలిచిన కాల్ వివరాలను విశ్లేషించి, ఇతర ఆధారాలను సేకరించడంతో నిందితుల పాత్ర బయటపడింది.ఈ క్రమంలో అక్టోబర్ 15వ తేదీ మధ్యాహ్నం 2.30 గంటలకు తిమ్మాపూర్ ఎక్స్ రోడ్,కొత్తూరు వద్ద ఇద్దరు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణ,వైద్య పరీక్షల అనంతరం అక్టోబర్ 16వ తేదీన వారిని న్యాయస్థానంలో హాజరుపరిచారు.ఫ్యూచర్ సిటీ పోలీసు కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి,ఐపీఎస్ పర్యవేక్షణలో,షాద్‌నగర్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ సీహెచ్.శిరీష రాఘవేంద్ర, ఐపీఎస్ మార్గదర్శకత్వంలో, షాద్‌నగర్ డివిజన్ ఏసీపీ ఎస్. లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో ఈ కేసు దర్యాప్తు చేపట్టారు. కొత్తూరు పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బి.నాగార్జున రెడ్డి, ఎస్సై ఎం.గోపాలకృష్ణతో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది కేసు ఛేదనలో కీలక పాత్ర పోషించారు. కేసును ఛేదించడంలో కృషి చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

# కల్లూర్ సర్పంచ్, ఉప సర్పంచ్ చెక్ పవర్లు రద్దు...

**రూ.5.85 లక్షల ప్రజాధనం సర్పంచ్ కుటుంబ సభ్యుల ఖాతాల్లోకి మళ్లింపు**

**మరో రూ.1.85 లక్షల నిధులూ నిబంధనలకు విరుద్ధంగా ఖర్చు...**

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా కఠిన చర్యలు**



**లోకేశ్వరం,అక్షిత న్యూస్ :** నిర్మల్ జిల్లా కుంటాల మండలం కల్లూర్ గ్రామ పంచాయతీలో వెలుగుచూసిన నిధుల దుర్వినియోగం వ్యవహారంపై జిల్లా యంత్రాంగం ఉక్కుపాదం మోపింది. ప్రభుత్వ నిబంధనలకు తిలోదకాలిచ్చి, ఆర్థిక అక్రమాలకు పాల్పడినట్లు నిర్ధారణ కావడంతో సర్పంచ్, ఉప సర్పంచ్‌ల చెక్ పవర్లను ఆరు నెలల పాటు రద్దు చేస్తూ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, గురువారం సంచలన ఉత్తర్వులు జారీ చేశారు.

**నిధుల మళ్లింపు ఇదీ తీరు..**

కల్లూర్ పంచాయతీలో 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగంలో పెద్దఎత్తున అవకతవకలు జరిగినట్లు అందిన ఫిర్యాదులపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టారు. ఈ విచారణలో నిబంధనలకు పూర్తిగా విరుద్ధంగా రూ. 5,85,933 గ్రామ పంచాయతీ నిధులను నేరుగా సర్పంచ్ కుటుంబ సభ్యుల వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు మళ్లించినట్లు స్పష్టమైంది. అంతేకాకుండా, మరో రూ. 1,85,043 విలువైన 15వ ఆర్థిక సంఘం గ్రాంట్ నిధులను కూడా అడ్డగోలుగా ఖర్చు చేసినట్లు తేలింది. గ్రామసభ ముందస్తు అనుమతి లేకపోవడం, కొటేషన్లు, టెండర్ నిబంధనలను పాటించకుండానే ఇష్టానుసారంగా పనులు చేపట్టినట్లు విచారణ నివేదికలో వెల్లడైంది.

**షోకాజ్ నోటీసులు..ఆపై చర్యలు**

ఈ విచారణ నివేదిక ఆధారంగా సర్పంచ్ పెంట దశరథ్,ఉపసర్పంచ్ సూర్యవంశీ నారాయణలకు అధికారులు తొలుత షోకాజ్ నోటీసులు జారీ చేశారు. వారు సమర్పించిన వివరణలను పరిశీలించగా అవి పూర్తిగా అసంతృప్తికరంగా ఉన్నట్లు తేలింది. ఆర్థిక అక్రమాలు రుజువు కావడంతో పంచాయతీ రాజ్ చట్టం రూల్ 42(1) (జి.ఓ.ఎం.ఎస్. నం. 30, తేదీ: 20.01.1995) ప్రకారం సర్పంచ్ పెంట దశరథ్, అలాగే చెక్కులపై ఉమ్మడి సంతకాలు చేసిన ఉపసర్పంచ్ సూర్యవంశీ నారాయణల చెక్ పవర్లను తక్షణమే అమల్లోకి వచ్చేలా ఆరు నెలల పాటు ఫ్రీజ్ చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

**ప్రత్యామ్నాయ ఏర్పాట్లు.. కలెక్టర్ హెచ్చరిక**

సర్పంచ్, ఉప సర్పంచ్‌ల చెక్ పవర్లు రద్దయిన నేపథ్యంలో.. గ్రామంలో అత్యవసర పరిస్థితులు, నిత్యం జరిగే అభివృద్ధి పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా కల్లూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి, కుంటాల మండల పంచాయతీ అధికారి ఉమ్మడి సంతకాలతో నిధులు ఉపసంహరించుకునేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు.

ప్రభుత్వ నిధుల దుర్వినియోగానికి పాల్పడినా, నిబంధనలను ఉల్లంఘించినా ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని కలెక్టర్ భవేశ్ మిశ్రా గట్టిగా హెచ్చరించారు. ప్రజాధనంలో ప్రతి పైసా ఎంతో విలువైందని, అది పూర్తిగా పారదర్శకంగా ప్రజల సంక్షేమం కోసమే ఖర్చు కావాలని ఆయన స్పష్టం చేశారు...

# జర్నలిస్టులపై పోలీసుల దాడి ఘటనపై జాతీయ ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు చేసిన న్యాయవాది నక్క ప్రమోద్





sustained severe injuries. Pothuri Shekar was reportedly so badly injured that he was unable to walk normally.

When produced before the learned Magistrate at Karimnagar, both journalists reportedly explained the alleged illegal detention, torture, humiliation and threats. The learned Magistrate reportedly directed that they undergo a further medical examination. The subsequent examination reportedly revealed severe injuries, and both journalists were sent to the Government Hospital at Karimnagar. According to the information available to me, **both journalists are currently receiving treatment in the Intensive Care Unit (ICU).**

The information received identifies SI Shekar as the officer who allegedly detained the journalists and participated in the incident. There are also allegations concerning CI Venkatesh and other police personnel. Their individual roles must be established through an independent and impartial investigation.

As Pothuri Shekar belongs to the Scheduled Caste (Madiga) community, I request the Commission to examine whether the alleged caste-based insults, humiliation and other acts attract the provisions of the Scheduled Castes and the Scheduled Tribes (Prevention of Atrocities) Act, 1989, as amended, and other applicable criminal laws.

The allegations raise serious concerns regarding personal liberty, human dignity, custodial violence, medical examination safeguards and the protection of Scheduled Caste citizens. The reported severity of the injuries and the journalists' current ICU treatment make urgent intervention necessary.

**Prayer for relief**

I respectfully request the Hon'ble Commission to:

1. Register this complaint and initiate urgent proceedings within its jurisdiction.
2. Seek an immediate report from the competent authorities regarding the detention and alleged torture of Pothuri Shekar and Sampath.
3. Recommend or request an independent investigation by an agency or officer unconnected with the police personnel complained against, as permitted by law.
4. Investigate the alleged roles of SI Shekar, CI Venkatesh and all other persons found to have been involved.
5. Preserve and examine available video-call evidence, call logs, CCTV footage, police station records, custody registers and vehicle movement records.
6. Obtain and examine the initial and subsequent medical examination records, medico-legal reports, hospital records and relevant court-production and remand documents.
7. Investigate the allegation of interference with the initial medical examination.
8. Examine the applicability of the SC/ST (Prevention of Atrocities) Act and other relevant criminal laws based on the evidence.
9. Ensure protection for both journalists, their families and witnesses against threats, intimidation or retaliation.
10. Recommend appropriate criminal and departmental action against persons found responsible, in accordance with law, and monitor the action taken.

2

**కరీంనగర్ అక్షిత బ్యూరో:** కరీంనగర్‌లో జర్నలిస్టులు పోతూరి శేఖర్ , సంపత్‌లపై పోలీసుల వేధింపులు, దాడి, కులం పేరుతో అవమానించారనే ఆరోపణలపై జాతీయ షెడ్యూల్డ్ కాస్ట్స్ కమిషన్ కు ఫిర్యాదు చేసినట్లు న్యాయవాది నక్క ప్రమోద్ తెలిపారు. ఈ ఘటనపై సమగ్ర, నిష్పక్షపాత విచారణ జరిపించాలని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, బాధితులకు రక్షణ కల్పించాలని ఫిర్యాదులో కోరినట్లు పేర్కొన్నారు. ఘటనకు సంబంధించిన వైద్య నివేదికలు, ఇతర ఆధారాలను పరిశీలించి నిజానిజాలు వెలికితీయాలని కమిషన్‌ను విజ్ఞప్తి చేసినట్లు న్యాయవాది నక్క ప్రమోద్ తెలిపారు.

# కొత్త బార్లకు లక్కీడ్రా ద్వారా ఎంపిక



**మహబూబ్ నగర్,అక్షిత ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా 41 బార్ల ఏర్పాటుకు నోటిఫికేషన్ జారీ చేయగా, దరఖాస్తుల స్వీకరణ గడువు ఈ నెల 12వ తేదీతో ముగిసింది. ఒక్కో దరఖాస్తుకు రూ.లక్ష చొప్పున నాన్-రిఫండబుల్ ఫీజును దరఖాస్తుదారులు చెల్లించారు. ఇందులో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లాకు రెండు కొత్త బార్లు కేటాయించారు.

ఈ రెండు బార్ల ఏర్పాటుకు శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా లక్కీ డ్రా నిర్వహించి ఎంపిక ప్రక్రియను పూర్తి చేశారు. మహబూబ్‌నగర్ నగరపాలక సంస్థ పరిధిలోని బార్‌కు సంబంధించి మొత్తం 78 దరఖాస్తులు, దేవరకద్ర మున్సిపాలిటీ పరిధిలోని బార్‌కు 90 దరఖాస్తులు అందాయి.

లక్కీ డ్రా ద్వారా మహబూబ్‌నగర్ నగరపాలక సంస్థ పరిధిలో బార్ ఏర్పాటుకు టోకెన్ నంబర్ 34 కలిగిన కొంగు రాజయ్య ఎంపికయ్యారు. దేవరకద్ర మున్సిపాలిటీ పరిధిలో బార్ ఏర్పాటుకు టోకెన్ నంబర్ 53 కలిగిన జంగ నగేష్ ఎంపికయ్యారు.

ప్రభుత్వం నిర్ణయించిన వార్షిక లైసెన్స్ ఫీజు ప్రకారం మహబూబ్‌నగర్ నగరపాలక సంస్థ పరిధిలోని బార్‌కు రూ.40 లక్షలు, దేవరకద్ర మున్సిపాలిటీ పరిధిలోని బార్‌కు రూ.32 లక్షలుగా నిర్ణయించారు.

ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్. బి హరిప్రియ,అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని, ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ జి.శ్రీనివాస్,

జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY
శనివారం ।17। అక్టోబర్। 2026

## ధనలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనం



నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి: నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం లో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం నాడు మూలవిరాట్ ను ధనలక్ష్మి రూపంలో అలంకరించారు. విశేష అభిషేక కార్యక్రమంలో పలువురు దంపతులు పాల్గొనగా సామూహిక పూజా కార్యక్రమంలో పలువురు మహిళలు దంపతులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జోషి పాండురంగ శర్మ సామూహిక పూజా కార్యక్రమాలు జరిపించారు అనంతరం గణపతి సుబ్రహ్మణ్యం దుర్గ పూజలు నిర్వహించి మహా నీరాజనం సమర్పించారు అనంతరం వాసవి భజన మండలి ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలు చేపట్టి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు సాయంకాలం ప్రదోష పూజ అనంతరం లక్ష్మీనరసింహస్వామి ఉపాసకులు నాగరాజు ఆధ్వర్యంలో లక్ష్మీనరసింహస్వామి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పలు దంపతులు పాల్గొనగా పూజా కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు హరిబాబు ఆలయ అధ్యక్షులు అంజయ్య తో పాటు పట్టణ ఆర్యవైశ్య సంఘాలు భక్తులు పాల్గొన్నారు.

### ఆర్ఎస్పీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అవగాహన సదస్సును ప్రారంభించిన ఐదవ వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి రాము



కల్వకుర్తి అక్షిత ప్రతినిధి: కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మండలం కేంద్రంలో ఆర్ఎస్పీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐదవ వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి రాము ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల గురుంచి ఓటర్ నమోదు చెయ్యడం జరిగింది ప్రతి ఒక్క పట్ట భద్రుడు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో2023 సంవత్సరంలోపు డిగ్రీ పూర్తి చేసుకున్న అనేకమంది మహిళలు పురుషులు పాల్గొని ఓటర్ నమోదు చేయడం జరిగింది

ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ పి ఫౌండేషన్ బోర్డు డైరెక్టర్ అశ్విన్ కుమార్ మరియు బోర్డు మెంబర్స్ బండ్ల చందు,కొమ్ము కిరణ్ కుమార్,దొబ్బల భాస్కర్ కొప్పు మహేష్ సింగపాకుల రాము వసుపుల శ్రీకాంత్ యాదగిరి నాయకులు శ్రీను నాయక్ రాములు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్)లో తలమద్రి గ్రామస్తుల చేరిక



అదిలాబాద్/ ఇచ్చోడ అక్షిత న్యూస్ : అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని తలమద్రి గ్రామానికి చెందిన పలువురు యువకులు, మహిళలు శుక్రవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) లో ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు, బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు సమక్షంలో చేరా రు. ఈ సంద ర్భంగా జిల్లా అధ్యక్షు లు, మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపు రావు మాట్లాడుతూ టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట కవిత పార్టీ ఆవిర్భావం తరువాత ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల పట్ల ప్రజలు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అన్నారు. ప్రజల సంక్షేమం, అభి వృద్ధి లక్ష్యంగా పార్టీ ముందుకు సాగుతోందని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన తలమద్రి గ్రామస్తుల కు ఆయన పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ప్రీ-స్కూళ్లకు ధీటుగా అంగన్‌వాడీ కేంద్రాల్లో నాణ్యమైన సేవలు

**ఆరోగ్యకరమైన తల్లి--బిడ్డలతో ఆరోగ్య తెలంగాణ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం**

**చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం**

**ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి**

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



మెదక్ అక్షిత బ్యూరో: పిల్లల ఆరోగ్యం, పోషణ, సమగ్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహార సేవలను నిరంతరం అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు.సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో మెదక్ జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో నిర్వహించిన 9వ జాతీయ పోషణ మాసం -- 2026ముగింపు కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గణేశ్వర్, అడిషనల్ డిఆర్డిఓ సరస్వతి, మెదక్ రామయంపేట్ సిడిపిఓల తో కలిసి కలెక్టర్ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. ప్రతి కుటుంబం పోషకాహారంపై అవగాహన పెంపొందించుకోవాలని, పిల్లలు, గర్భిణీలు, బాలింతలు, కిషోర బాలికలకు వయస్సు అవసరాలకు అనుగుణంగా సమతుల ఆహారం అందించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.9వ జాతీయ పోషణ మాసం --లో భాగంగా నెల రోజుల పాటు పోషణ ప్రాముఖ్యత, పోషణ్ ట్రాకింగ్, జన ఆందోళన్, సమతుల ఆహారం , పోషకాహారం వంటి అంశాలపై గర్భిణీలు, బాలింతలు, తల్లిదండ్రులు, కిషోర బాలికలు , పిల్లలకు అవగాహన కల్పించారని తెలిపారు.. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు , కిషోర బాలికలకు అందించాల్సిన వివిధ రకాల పోషకాహారం గురించి వివరించారు.



అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహార సేవలు, వివిధ రకాల పోషకాహార పదార్థాల వినియోగం, పరిశుభ్రత, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్ల ప్రాధాన్యత పై తల్లిదండ్రులకు అవగాహన కల్గి ఉండాలన్నారు.

ముఖ్యంగా 3--5 సంవత్సరాల పిల్లల్లో శారీరక, మానసిక, భాషా, మేధో , సృజనాత్మక అభివృద్ధికి అనుగుణంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తున్న ప్రీస్కూల్ కార్యక్రమాల గురించి వివరించడం జరిగిందన్నారు.

అనంతరం 09 వ జాతీయ పోషకాహార మాసంలో ఉత్తమ సేవలందించిన అధికారులను అంగన్వాడి సిబ్బందిని కలెక్టర్ మెమొంటోలతో సత్కరించారు.

అనంతరం కలెక్టర్ అంగన్వాడి పిల్లలు ఏర్పాటు చేసిన పోషకాహార స్టాల్స్‌ను సందర్శించి, వారు తయారు చేసిన ఆహారాన్ని రుచి చూసి అభినందించారు.

ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఉద్యోగులు, వైద్య శాఖ అధికారులు,అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నీళ్లు, కరెంట్ ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం గోస పెడుతోంది

**ఆంధ్రకు నీళ్లు పారించి.. తెలంగాణ రైతులకు కన్నీళ్లు మిగిల్చిన రేవంత్ రెడ్డి**

**సిరిసిల్లలో బీఆర్ఎస్ నేతల ప్రెస్‌మీట్.. విద్యుత్ కోతలు ఎత్తివేయాలని డిమాండ్**



రాజన్న సిరిసిల్ల అక్షిత బ్యూరో: కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను విస్మరించి, సాగునీరు, విద్యుత్ సరఫరా చేయడంలో విఫలమైందని బీఆర్ఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌కు నీళ్లు పారించి, తెలంగాణ రైతులకు కన్నీళ్లు మిగిల్చిన దుర్మార్గుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శుక్రవారం సిరిసిల్ల పట్టణంలోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ నాయకులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

రైతులకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

కాంగ్రెస్ అంటేనే స్కాంగ్రెస్ అని తోట ఆగయ్య విమర్శించారు. బొగ్గు కుంభకోణంలో రూ.3 వేల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపిస్తూ, మరోవైపు రైతులకు సరిపడా విద్యుత్ సరఫరా చేయకుండా వ్యవసాయ రంగాన్ని ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. పంటలు పండితే బోనస్ ఇవ్వాల్సి వస్తుందనే ఉద్దేశంతోనే రైతులకు సాగునీరు, విద్యుత్ అందించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు.

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో రైతులకు సాగునీరు, నిరంతర విద్యుత్ అందించి వ్యవసాయాన్ని పండుగలా మార్చామని తోట ఆగయ్య పేర్కొన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు సరైన భరోసా లేకుండా పోయిందని విమర్శించారు. యాసంగి సీజన్‌లో వరి సాగు చేయవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వరి సాగు చేయకపోతే రైతులు ఎలా బతకాలని, వారికి ప్రభుత్వం ఏ విధంగా న్యాయం చేస్తుందని నిలదీశారు.

రైతుల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని క్షమించరని హెచ్చరించారు.

**రైతులను ముంచిన రేవంత్ రెడ్డి: గూడూరి ప్రవీణ్**

బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గూడూరి ప్రవీణ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులను ముంచుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో విద్యుత్ కోతలు విధిస్తూ, రైతుబంధు పథకాన్ని సక్రమంగా అమలు చేయకుండా రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు.

**సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు**

ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్, మ్యాన రవి, గజాభింకర్ రాజన్న, కౌన్సిలర్లు బాలు, నాగరాజు, సంపత్, శ్రీకాంత్ రావు, అమర్ రావు, మీసాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జర్నలిస్టులను
# పరామర్శించిన బండి శ్రీనివాస్ శ్రీ సన్

**"బండ బూతులు తిడుతూ కొట్టారు.. బట్టలు విప్పించి, బూట్లు నాకించారని ఆరోపణలు"**

**సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలి**



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** కరీంనగర్ రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన ఘటనలో థర్డ్ డిగ్రీ ప్రయోగించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యవహారంలో, కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జర్నలిస్టులు పొత్తూరు శేఖర్, రాతిపల్లి సంపత్‌లను భారతీయ నవజీవన్ పార్టీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు బండి శ్రీనివాస్ శ్రీ సన్ పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, శరీరాలపై కనిపించిన గాయాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా బాధిత జర్నలిస్టులు కన్నీటి పర్యంతమవుతూ, తమను అసభ్య పదజాలంతో దూషిస్తూ కొట్టారని, బట్టలు విప్పించి బూట్లు నాకించారని ఆరోపిస్తూ తమకు ఎదురైన ఘటనను బండి శ్రీనివాస్ శ్రీ సన్ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. బాధితులు వివరించిన ఆరోపణలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని, వాటి నిజానిజాలను నిష్పాక్షిక విచారణ ద్వారా వెలుగులోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చి, నిజమైన బాధితులకు అండగా నిలుస్తూ, అధికారుల దృష్టికి వాస్తవాలను తీసుకెళ్లే జర్నలిస్టులపై బెదిరింపులు, వేధింపులు జరుగుతున్నాయనే ఆరోపణలు ప్రజాస్వామ్యానికి ఆందోళనకరమని బండి శ్రీనివాస్ శ్రీ సన్ పేర్కొన్నారు. మీడియా స్వేచ్ఛను గౌరవించడం, జర్నలిస్టులు తమ వృత్తిపరమైన బాధ్యతలను భయాందోళనలు లేకుండా నిర్వర్తించే పరిస్థితులు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు.

**""డీజీపీ, జిల్లా ఎస్పీకి లేఖలు --- సిట్టింగ్ జడ్జితో విచారణకు డిమాండ్""**

ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర డీజీపీకి, రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీకి లేఖలు పంపించినట్లు బండి శ్రీనివాస్ శ్రీ సన్ తెలిపారు. ఈ వ్యవహారంలో డీఎస్పీ నాగేంద్ర చారి, ఎస్ఐ చొక్కాల శ్రీకాంత్, సీఐ ఓ. వెంకటేష్, హెడ్ కానిస్టేబుల్ పొన్నం భూమయ్యతో పాటు సంబంధిత ఇతర పోలీసు సిబ్బంది పాత్రను కూడా అందుబాటులో ఉన్న ఆధారాల మేరకు విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారుల బాధ్యతను నిష్పాక్షిక విచారణ ద్వారానే నిర్ధారించాలని స్పష్టం చేశారు.

పోలీసులపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో, విచారణ నిష్పాక్షికతపై ప్రజల్లో నమ్మకం కలిగేలా తెలంగాణ హైకోర్టు సిట్టింగ్ జడ్జి నేతృత్వంలో న్యాయ విచారణ జరిపించాలని కోరారు. ఈ మేరకు సంబంధిత న్యాయస్థానం పరిధిలో సాధ్యమైన చట్టపరమైన చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల వైద్య నివేదికలు, గాయాలకు సంబంధించిన రికార్డులు, పోలీస్ స్టేషన్ సీసీటీవీ ఫుటేజీ, స్టేషన్ డైరీ, కేసు డైరీ, రిమాండ్ పత్రాలు, విధుల రికార్డులు, ఎలక్ట్రానిక్ ఆధారాలు, సాక్షుల వాంగ్మూలాలను తక్షణమే భద్రపరిచి పరిశీలించాలని కోరారు. ఆధారాలు నాశనం కాకుండా సంబంధిత అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

**""తప్పుడు సాక్షుల ఆరోపణలపైనా విచారణ జరపాలి""**

ఈ కేసుకు సంబంధించి తప్పుడు సాక్షులను సృష్టించినట్లు లేదా కల్పిత వాంగ్మూలాలను ఉపయోగించినట్లు ఆరోపణలు ఉంటే, వాటిపైనా సమగ్ర విచారణ జరపాలని బండి శ్రీనివాస్ శ్రీ సన్ కోరారు. సాక్షుల వాంగ్మూలాలు, కేసు రికార్డులు, ఇతర ఆధారాలను పరస్పరం పోల్చి పరిశీలించి వాస్తవాలను నిర్ధారించాలని అన్నారు. గంభీరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఇతర వ్యక్తులపై తప్పుడు కేసులు నమోదు చేసినట్లు వచ్చిన ఆరోపణలను కూడా విచారణ పరిధిలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. "నిజాన్ని వెలికితీయాల్సిన వ్యవస్థలోనే తప్పుడు సాక్షులను సృష్టించినట్లు ఆరోపణలు రావడం సిగ్గుచేటు. అయితే, ప్రతి ఆరోపణను ఆధారాలతో విచారించి వాస్తవాలను నిర్ధారించాలి. సాక్ష్యాలను కల్పించినట్లు లేదా తప్పుడు వాంగ్మూలాలను ఉపయోగించినట్లు రుజువైతే, సంబంధిత వ్యక్తులపై వర్తించే చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవాలి. అమాయకులను తప్పుడు కేసుల్లో ఇరికించినట్లు నిర్ధారణ అయితే బాధ్యులను చట్టం ముందు నిలబెట్టాలి" అని ఆయన పేర్కొన్నారు.

**ఎస్ఐ సహా బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి --- రుజువైతే సర్వీసు నుంచి తొలగించాలి**

ప్రజల సమస్యలను ప్రశ్నించే గొంతుకలను బెదిరింపులతో అణచివేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. ఈ ఘటనపై నిజాలు వెలుగులోకి రావాలి. బాధ్యులైనా పోలీస్ అధికారులపై హోదాతో సంబంధం లేకుండా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. జర్నలిస్టులకు న్యాయం జరిగే వరకు ఈ అంశాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తాం" అని బండి శ్రీనివాస్ శ్రీ సన్ స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర డీజీపీ, రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ ఈ వ్యవహారాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని నిష్పాక్షిక విచారణకు చర్యలు చేపట్టాలని, బాధిత జర్నలిస్టులకు న్యాయం జరిగేలా చట్టప్రకారం వ్యవహరించాలని భారతీయ నవజీవన్ పార్టీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు, పోటీ చేసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి బండి శ్రీనివాస్ శ్రీసన్ విజ్ఞప్తి చేశారు.

## కల్వకుర్తి దుర్గామాత అమ్మవారి ప్రత్యేక పూజలు పాల్గొన్న ఉప్పల వెంకటేష్ అన్న, (రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్)



**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** కల్వకుర్తి మున్సిపల్ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం, హనుమాన్ దేవాలయం,తిలక్ నగర్ లోని దుర్గామాత దేవాలయం, పోచమ్మ దేవాలయం వద్ద ఉన్న దుర్గామాత ఆలయం నందు ధనలక్ష్మి అవతారంలో దుర్గా దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలలో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ భావాండ్ల మధు కార్మిక నాయకుడు సూర్య ప్రకాష్ రావు మనోహర్ రెడ్డి ఉప్పల వెంకటేష్ అన్న సైన్యం గోపాల్ నాయక్ దారమోని గణేష్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆయన ముఖ్య అనుచరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి ఫ్యాక్టరీ వద్ద చెరుకు రైతుల సమస్యలపై చర్చలు



**వనపర్తి అక్షిత ప్రతినిధి :** వనపర్తి జిల్లా కొత్తకోట మండలం అప్పరాల శివారులో ఉన్న కృష్ణవేణి షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యంతో తెలంగాణ చెరుకు రైతుల సంఘం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కమిటీ నాయకులు గురువారం మధ్యాహ్నం చర్చలు జరిపారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు పలు డిమాండ్లను యాజమాన్యం ముందు ఉంచారు. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎండీ జబ్బర్ మాట్లాడుతూ చెరుకుకు టన్నుకు రూ.6 వేలు మద్దతు ధర ఇవ్వాలని, టన్నుకు రూ.వెయ్యి బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతుల రికవరీతో సంబంధం లేకుండా మద్దతు ధర ఇవ్వాలన్నారు. ట్రాన్స్ పోర్ట్, కటింగ్ ఖర్చులు, లేబర్ ఖుషీ అమౌంట్ ను యాజమాన్యమే భరించాలని కోరారు. చెరుకు అభివృద్ధి కోసం రైతులకు ఎకరాకు రూ.30 వేలు రుణంగా ఇవ్వాలని, సీడీసీ నిధులతో రైతుల పొలాల నుంచి రోడ్ల మరమ్మతులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. షుగర్ కేన్ కమిషనర్ ఆధ్వర్యంలో చర్చలు జరపాలని కోరారు. ఈ చర్చల్లో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎండీ జబ్బర్, ఉమ్మడి జిల్లా నాయకులు జీఎస్ గోపి, పి. తిరుమలేష్, ఎస్.సి. అరుణ్ కుమార్, గోపాల్ రెడ్డి, రైతులు శంకర్ నాయక్, స్వామి నాయక్, చంద్రన్న, రాజు, వెంకట్ రాములు, విజయ్ కుమార్, రాఘవేంద్ర, దీప్లా నాయక్, వెంకటన్న నాయక్, ఫ్యాక్టరీ డైరెక్టర్ రవికుమార్, రామరాజు, నాగార్జునరావు, రామ్మోహన్ రావు పాల్గొన్నారు.

## వాసవి ఏసీ కల్యాణ మండపం ప్రారంభం

**హాజరైన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్య రావుల రవీంద్రనాథ్ రెడ్డి, వనపర్తి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఇటుకూరి బుచ్చయ్య**



**వనపర్తి అక్షిత ప్రతినిధి :** వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా ఆరో రోజైన శుక్రవారం మూలా నక్షత్రాన్ని పురస్కరించుకుని అమ్మవారిని శ్రీ సరస్వతీ దేవిగా అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన మహిళలచే ప్రత్యేకంగా సుబ్రహ్మణ్య స్వామి వ్రతం నిర్వహించగా, అనంతరం మహిళలు కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ వాసవి ఏసీ కల్యాణ మండపాన్ని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కల్వ సుజాత, మాజీ ఎమ్మెల్యే రావుల రవీంద్రనాథ్ రెడ్డి, వనపర్తి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఇటుకూరి బుచ్చయ్య, హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట పట్టణ ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షుడు భీమా ప్రభాకర్, పట్టణ అధ్యక్షుడు భీమా చంద్రకాంత్, కమిటీ సభ్యులు శ్రీనివాసులు, శంకర్, భీమ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా దేవి నవరాత్రి వేడుకలు..

**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**ఉప్పల్ అక్షిత ప్రతినిధి, అక్టోబర్ 16 :** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని చిలుకనగర్ సింగం తండాలో శుక్రవారం అమ్మవారి ఆలయం వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆయన ప్రార్థించారు. దేవి నవరాత్రులు హిందూ సంప్రదాయంలో విశేష ప్రాధాన్యత కలిగిన పర్వదినాలని, ఈ తొమ్మిది రోజుల ఉత్సవాలు భక్తి, ఆధ్యాత్మికత, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. అమ్మవారిని భక్తిశ్రద్ధలతో ఆరాధించడం ద్వారా ప్రజల్లో ఆధ్యాత్మిక చింతన పెంపొందడంతో పాటు సమాజంలో ఐక్యత, సోదరభావం బలపడతాయని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని, కుటుంబాల్లో సుఖశాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రత్యేక పూజల అనంతరం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని పంపిణీ చేసి, సేవా కార్యక్రమాల్లో భాగస్వాములయ్యారు. పండుగలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజలందరినీ ఒకచోట చేర్చి పరస్పర ఆప్యాయతను పెంపొందిస్తాయని, ఇలాంటి కార్యక్రమాలు మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. చిలుకనగర్ సింగం తండాలో దేవి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన పూజలు, అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో స్థానిక భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తి వాతావరణంలో సాగిన ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



## బిమామడలో విద్యుత్ సరఫరా నిలిపివేత..

**బిమామడ, (అక్షిత ప్రతినిధి):** బిమామడ మండలంలోని పలు గ్రామాల్లో ఈరోజు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ బాలయ్య తెలిపారు. 33/11 కేవీ సబ్ స్టేషన్లు అయిన పొన్కల్, దిమ్మదుర్తి, తాంద్ర, చింతల చందా సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు ఈ విద్యుత్ అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. నెలవారీ మరమ్మతుల్లో భాగంగా 33 కేవీ దిమ్మదుర్తి ఫీడర్ పైన చెట్ల కొమ్మలను తొలగించుటకు మరియు విద్యుత్ లైన్లో ఉన్న మరమ్మతులను సరి చేయుట కొరకు ఈ షట్ డౌన్ తీసుకుంటున్నట్లు తెలిపారు.

ఆయా గ్రామాల విద్యుత్ వినియోగదారులందరూ ఈ అసౌకర్యాన్ని మన్నించి విద్యుత్ శాఖకు సహకరించగలరని ఏఈ బాలయ్య కోరారు. పనులు పూర్తయిన అనంతరం విద్యుత్ సరఫరా పునరుద్ధరించబడునని తెలిపారు.

## శ్రీ భవాని అమ్మవారికి సారె సమర్పించిన రచ్చకట్ట మహిళలు



**వనపర్తి అక్షిత ప్రతినిధి :** వనపర్తి జిల్లా కొత్తకోట మండల కేంద్రంలోని శ్రీ భవాని శంకర దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆరో రోజు శుక్రవారం శ్రీ సరస్వతీ దేవి అలంకారంలో ఉన్న శ్రీ అంబ భవాని దేవి అమ్మవారికి రచ్చకట్ట రెడ్డి మహిళా సంఘం ఆధ్వర్యంలో సారె సమర్పించారు. రచ్చకట్ట నుండి భవాని అమ్మవారి ఆలయం వరకు మేళతాళాలతో అంగరంగ వైభవంగా శోభాయాత్ర నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ ప్రత్యేక పూజలు చేసి అత్యంత భక్తి శ్రద్ధలతో అమ్మవారికి సారె సమర్పించి దివ్య ఆశీస్సులు పొందారు. కొత్తకోటలో మహిమాన్వితంగా వెలుగొందుతున్న కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి అయిన అంబ భవాని మాత కృపా కటాక్షాలతో పట్టణ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ సారె సమర్పించినట్లు మహిళలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి మహిళా సంఘం సభ్యులు తమ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు.

## అడవిదేవులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైభవంగా బతుకమ్మ సంబరాలు



**అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి:** అడవిదేవులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.వైద్యాధికారి డాక్టర్ సయ్యద్ అజహర్ అహ్మద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో వైద్య సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా డాక్టర్ కె. రామాంజనేయులు,డాక్టర్ నిపుణ్ హాజరయ్యారు.నర్సింగ్ అధికారులు,ఎంఎల్‌హెచ్‌పీలు,ఏఎన్ఎంలు,ఆశా వర్కర్స్ కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొని పండుగ సందడిని నెలకొల్పారు.తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఆరోగ్య కేంద్రంలో సమష్టిగా నిర్వహించడంతో ఆహ్లాదకర వాతావరణం ఏర్పడింది.

# మోసపోయినం.. ఘోస పడుతున్నం..




**ఆనాడు కేసీఆర్ చెప్పిందే నిజమైంది..**

**ఎల్‌నీనో ప్రభావంతో పంటలు ఎండిపోతుంటే తమాషాలు చూస్తున్నారా..**

**పంటలు ఎండిన రైతులు పండుగ ఎలా చేసుకోవాలి..**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచించాల్సిన తరుణం..**

**ప్రతి రైతుకు ఎకరాకు 50 వేలు పరిహారం ఇవ్వాలి..**

**లేదంటే సర్కారుతో ఇక యుద్ధమే..**

**షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ఆగ్రహం..**

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** ఎల్ నీ నో ప్రభావంతో పంటలు ఎండిపోతున్నాయి.. సకాలంలో విద్యుత్ అందించాల్సిన ప్రభుత్వం వేడుక చూస్తుంది.. పంటలు ఎండిపోయి అవస్థలు పడుతున్న రైతులు పండగ ఎలా చేసుకోవాలి.. కనీస ప్రణాళిక లేకుండా ప్రభుత్వం ఎలా నడిపిస్తున్నారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇకనైనా స్పందించాలి.. నష్టపోతున్న అన్నదాతలకు పరిహారం అందించాలి.. లేదంటే సర్కారుపై ఇక యుద్ధమే.. అని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై .అంజయ్య యాదవ్ అన్నారు. షాద్ నగర్ పట్టణంలోని బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేవలం అన్నదాతలు మాత్రమే కాదు.. సామాన్యులు జీవించాలన్నా వ్యవసాయం బాగుండాలి. వ్యవసాయం బాగుండాలంటే నీరు, విద్యుత్ సమృద్ధిగా ఉండాలి. అందుకే గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ రైతుబంధు ద్వారా ఆర్థిక సాయం, సకాలంలో ఎరువుల పంపిణీ, వ్యవసాయ సమయంలో అతివృష్టి, అనావృష్టి పరిస్థితులను ఎదుర్కొనేందుకు సమీక్షల నిర్వహణ ద్వారా వ్యవసాయాన్ని విజయవంతంగా ముందుకు నడిపించారన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఎల్ నినో ప్రభావం వల్ల పంటలు ఎండిపోతుంటే విద్యుత్ ఇవ్వకుండా రైతుల సహనాన్ని పరీక్షిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం పంటలకు 25 రోజులు పూర్తిస్థాయిలో కరెంటు ఇచ్చినా వ్యవసాయం బాగుపడుతుందని, అలాంటి సహకారం ప్రభుత్వం నుంచి లేకపోవడం వల్ల మొక్కజొన్న పూర్తిగా ఎండిపోయిందని, వరి చేలు కూడా పాడైపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందే కేసీఆర్ మోసపోతే ఘోషపడతామని చెప్పారని, ప్రస్తుతం అదే జరుగుతుందని అన్నారు. శ్రీశైలం, కాళేశ్వరం ద్వారా నీటిని నిలువ చేసుకొని రైతులకు అందించాల్సిన బాధ్యతను కూడా మర్చిపోయారని అన్నారు. సమీక్షల ద్వారా కనీసం అధికారులను అప్రమత్తం కూడా చేయని దుస్థితి నెలకొందన్నారు. 40 లక్షల టన్నుల బొగ్గును మాయం చేసి అవినీతికి పాల్పడిన చరిత్ర కాంగ్రెస్ కే దక్కుతుందన్నారు. హైడ్రో పవర్ లేకపోతే థర్మల్ పవర్ ద్వారా ఎందుకు విద్యుత్ ఉత్పత్తి చేసుకోలేకపోతున్నారని ప్రశ్నించారు. ఇప్పటికే చాలా వరకు నష్టం జరిగిందని కానీ ఎక్కడ ఎంత నష్టం జరిగిందో ఈరోజుకు తెలుసుకోలేకపోయారని వెల్లడించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి జరిగిన నష్టానికి రైతులకు ఎకరాకు 50 వేలు చొప్పున పరిహారం అందించాలని సూచించారు. కనీసం ఇంకో 20 రోజులైనా 24 గంటలు విద్యుత్ ఇచ్చి అన్నదాతలకు సహకరించాలన్నారు. లేదంటే ఆందోళన తప్పదని హెచ్చరించారు. నేతలు వి. నారాయణరెడ్డి, ఈట గణేష్, రాజా వరప్రసాద్, లక్ష్మణ్ నాయక్, శ్రీధర్ రెడ్డి, దేవేందర్ యాదవ్, జూపల్లి శంకర్, రవి యాదవ్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు..

## జర్నలిస్టులను కించపరిస్తే ఎంతటి వారైనా సహించం

**ఆత్మగౌరవం కోసం ఐక్యంగా పోరాడతామని : జర్నలిస్టుల హెచ్చరిక**



**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** జర్నలిస్టులను తక్కువ చేసి మాట్లాడినా అవమానించినా ఊరుకునేది లేదని జర్నలిస్టులు తీవ్రంగా హెచ్చరించారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చి, పాలకులు,అధికారుల దృష్టికి చేర్చే విలేకరులను కించపరచడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. సమాజ హితం కోసం నిరంతరం శ్రమించే వారిని అవమానించేలా మాట్లాడటం ఏమాత్రం సమంజసం కాదని అన్నారు. జర్నలిస్టుల పట్ల గౌరవం లేకుండా ప్రవర్తించే వ్యక్తుల తీరును వారు తీవ్రంగా ఖండించారు.ఇలాంటి చర్యలను చూస్తూ ఊరుకునేది లేదని, అవమానించే వారిపై ఐక్యంగా నిరసన తెలుపుతామని స్పష్టం చేశారు. ఎండనకా, వాననకా క్షేత్రస్థాయిలో పనిచేస్తూ ప్రజలకు నిజాలను చేరవేస్తున్న తమను అవహేళన చేయడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

**జర్నలిస్టుల ఆత్మగౌరవాన్ని కాపాడుకుంటాం**

జర్నలిస్టుల ఆత్మగౌరవాన్ని కాపాడుకునేందుకు ఎంతవరకైనా పోరాడతామని,అందులో భాగంగా సంబంధిత వ్యక్తులకు చెందిన వార్తల ప్రచురణపై సమష్టిగా నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. జర్నలిస్టులంతా ఒకే తాటిపై నిలబడి, తమ గౌరవానికి భంగం కలిగించే ఎవరినీ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. పత్రికా స్వేచ్ఛను హరించేలా విలేకరుల విధులకు ఆటంకం కలిగించేలా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని జర్నలిస్టులు అభిప్రాయపడ్డారు. ప్రజాప్రతినిధులు నాయకులు బాధ్యతాయుతంగా మాట్లాడాలని,విమర్శలు ఉంటే హుందాగా తెలపాలే తప్ప,వృత్తిని కించపరిచేలా వ్యాఖ్యానించకూడదని హితవు పలికారు. విలేకరులను అవమానించేలా మాట్లాడిన మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.జర్నలిస్టులందరికీ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని,లేనిపక్షంలో తదుపరి కార్యాచరణను ప్రకటించి ఐక్యంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## గంగారం తండాలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన

**పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు**

**గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్**



**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి :** రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని గంగారం గ్రామపంచాయతీ గంగారం తండాలో శుక్రవారం ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. గంగారం తండాకు చెందిన మునావత్ పూజిత నరేష్ దంపతుల ఇంటి నిర్మాణానికి గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ శంకుస్థాపన చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కేఎల్ఆర్ ఆధ్వర్యంలో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన పేదలకు సొంతింటి కల నెరవేరుతోందని ఈ సందర్భంగా సర్పంచ్ దేవేందర్ నాయక్ తెలిపారు.

**ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి**

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ మాట్లాడుతూ.. ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సొంత ఇంటి నిర్మాణం ప్రారంభించుకోవడం ప్రతి కుటుంబానికి ఎంతో సంతోషకరమైన విషయమని, ఇందిరమ్మ ఇళ్లతో పేద కుటుంబాలకు భరోసా లభిస్తోందని పేర్కొన్నారు. గంగారం గ్రామపంచాయతీ పరిధిలో సుమారు 25 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను చేపడుతూ ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందాలని ఆకాంక్షించారు. గ్రామ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఈ శంకుస్థాపన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్, ఉపసర్పంచ్ మహేందర్, వార్డు సభ్యులు ఎం. రవి, ఎం. మోహన్, ఎం. ధర్మ, ఎం. దేవా, ఎం. జ్యోతి, గోపి, శ్రీనివాస్, ఎం. రాజేష్, ఎం. నీలియా, ఎం. భాస్కర్, ఎం. లక్ష్మి, నరేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.